## వైవిగౌడ్‌ను పర్మార్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



పర్మార్శిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**మాడ్గుల, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామ సర్పంచ్, తెలంగాణ పంచాయితీ చాంబర్ కార్యదర్శి యాచారం వెంకటేశ్వర్లగౌడ్‌ను కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారయణరెడ్డి శుక్రవారం పరామర్శించారు. వెంకటేశ్వర్లుగౌడ్ ఎన్నికలలో సమయంలో బాగా తిరగడంతో వైరల్ ఫీవర్‌కు గురయ్యారు. దీంతో ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పోందారు. ప్రభుత్వ ఏర్పాటు బిజీలో ఉన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శుక్రవారం ఆయన నివాసంలో కలసి పర్మార్శించారు. ఈ సందర్భంగా వెవిగౌడ్‌ను విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట మాడ్గుల నాయకులు సూదిని కొండల్‌రెడ్డి, కల్వకుర్తి నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, భూపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ధరణి ఉద్యోగుల భూ దందా ఇద్దరిపై సస్పెన్షన్ వేటు

**ఆదిభట్ల డిసెంబరు 8, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లాలోని పరిపాలన కార్యాలయం ధరణి మాయా జాలం చేశారు. ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు అక్రమార్కులతో చేతులు కలిపి నెల రోజుల వ్యవధిలోనే జిల్లాలో కోట్లలో విలువైన భూములను భూ దస్తావేదులను ఆమోదించినట్లు ఉన్నతాధికారులు గుర్తిం చారు. ఎన్నికల నేపథ్యంలో అధికారులు అందరూ బిజీగా ఉండడం ద్వారా ఇద్దరు ధరణి ఆపరేటర్లు కొంత మందితో కలిసి కోర్టు కేసులో ఉన్న భూములను మోటేషన్స్ పెండింగ్‌లో ఉన్న విలువైన భూ ముల పాస్‌బుక్‌లను ఉన్నతాధికారులకు తెలియకుండా జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ధరణి సమన్వయకర్త నరేష్ ధరణి ఆపరేటర్ మహేష్ ఇందులో సూత్రదారులు, మొత్తంగా 98 దరఖాస్తులను ధరణిలో నమోదు చేశారు. ఇద్దరుపై జిల్లా కలెక్టర్ పరిపాలన విభాగం అధికారి ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో ఈ మంగళవారం కేసు నమోదు చేశారు. ఇద్దరిని సస్పెండ్ చేసిన అధికార యంత్రాం గం ఈ వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు చేయాలని కలెక్టరేట్ అధికారులు ఆదిభట్ల సిఐ రఘువీరా రెడ్డికి ఫిర్యాదు చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి

## ప్రజా తీర్పును గౌరవిస్తాం

### మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**పరిగి డిసెంబరు 8, ప్రభాతవార్త :** గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాతీర్పును గౌరవిస్తామని పరిగి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి పట్టణంలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...గత పది సంవత్స రాలుగా సిఎం కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా అందేవి ధంగా వాటిని అమలు చేస్తూ అభివృద్ధి పథంలో నడిపించాం గత 10 సంవత్సరాలు పరిగి నియోజకవర్గ ప్రజలకు అందుబా టులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ఉన్నామని ఇక ముందు కూడా ఉంటామని అన్నారు. అదేవిధంగా గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను నమ్మి కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించారని వారు ప్రవేశపెట్టిన పథకాలు అన్నిటిని ప్రజలకు అందే విధంగా అమలు చేయాలని అన్నారు. ఇక ముందు కూడా ప్రతిపక్ష హోదాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన ప్రజల తరపున పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆర్. ఆంజనేయులు, పట్టణ మన్సి పల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, పార్టీ సీనియర్ నాయ కులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 4నుంచి 10వరకు ఎలిమెంటరీ డిప్లొమా పరీక్షలు..డిఇఓ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 8, ప్రభాతవార్త**

వచ్చే జనవరి 4వ తేదీ నుంచి 10వరకు 2022-2024 విద్యాసంవత్సరంనకు సంబంధించిన డిప్లోమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ మొదటి సంవత్సరం పరీక్షలు 2024జనవరి 4నుంచి 10వ తేదీ వరకు నిర్వహించటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా డిఇఓ విజయకుమారి పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని ఆయా సంబంధిత కళాశాలల ప్రధానోపాధ్యాయులు ఈ విషయాన్ని తమ విద్యార్థులకు తెలియజేయాలని తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆమె సూచించారు.

## వికారాబాద్‌కు మంచి రోజులు

### -టిపిసిసి ప్రధాన కార్యదర్శి రఘువీరా రెడ్డి



మాట్లాడుతున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి

**ధారూర్ డిసెంబరు 8, ప్రభాతవార్త :** వికారాబాద్‌కు మంచి రోజులు వచ్చాయని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీరారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా ఉండి నాయకులకు కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. ప్రతిపక్ష నాయకులను ఎన్ని విధాలుగా ఇబ్బందులు గురి చేసిన వెనుకడుగు వేయకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు. మున్ముందు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల్లో తమ పార్టీ నాయకులు గెలుపు కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం హర్షనీయమని రాజశేఖర్ రెడ్డి పాలనను మరిపించేలా రేవంత్ రెడ్డి పాలన ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి, బాబా ఖాన్, బుజ్జయ్య గౌడ్, ముజఫర్, మన్‌సింగ్, పాండు నారాయణ రెడ్డి, యాదగిరి కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అద్రాస్‌పల్లి భూ కబ్జాలపై దద్దరిల్లిన కలెక్టరేట్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 8, ప్రభాతవార్త**

అద్రాస్‌పల్లిలోని ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తుల కబ్జా చేశారని వెంటనే విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని అద్రాస్‌పల్లి గ్రామస్థులు డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు ఆ గ్రామ పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని మూడుచింతలపల్లి మండలం అద్రాస్‌పల్లికి చెందిన ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 235గల ప్రభుత్వ భూమి 15ఎకరాల వరకు ఉందని, దీనిలో కొందరికి కొంత భూమి ప్రభుత్వం ఇచ్చినట్లు, మిగతా ప్రభుత్వ భూమిలో సుమారు 3ఎకరాల20గుంటల వరకు కబ్జాకు గురైందని, ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేశారని అన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూమి కబ్జా అవుతుందని ఆక్రమణకు గురవుతుందని కబ్జాను నివారించాలని జిల్లా అధికారుల దృష్టికి, కలెక్టరేట్‌లో ప్రజావాణిలోనూ ఫిర్యాదులు, వినతిపత్రాలు అందజేయటం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం, 2021 నవంబరు 29న గ్రామసభలోనూ చర్చించి తీర్మాణంలు కూడ చేసి గతంలో అధికారులకు కబ్జాను తొలగించాలని కోరటం జరిగిందన్నారు. అయితే ఈ నెల 7వ తేదీన అద్రాస్‌పల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం సమావేశంలోనూ గ్రామానికి చెందిన ఆ ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి కాపాడాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. గతంలో 2020 ఆగస్టు 17వ తేదీన జిల్లా అదనపు కలెక్టర్‌కు గ్రామ సర్పంచు బి.లలితనర్సింలు, గ్రామ ఉపసర్పంచు జహంగీర్, పలువురు వార్డుసభ్యులు, గ్రామస్థులు ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతిపత్రం అందజేసి కోరటం జరిగిందని అన్నారు. 2022 ఏప్రిల్ 25తేదీన జిల్లా కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణిలోనూ ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరటం జరిగిందన్నారు. 27నవంబరు 2022న కూడ మరో సారి కలెక్టర్‌కు ఇవ్వటం జరిగిందన్నారు. ఎన్నిసార్లు జిల్లా కలెక్టర్‌కు, ప్రజావాణిలో ప్రభుత్వ భూమిని కాపాడాలని ఇచ్చినా అధికారుల నుంచి స్పందన లేదని వారు విమర్శించారు. అయితే రెండు సార్లు మండల సర్వే అధికారుల విచ్చేసి సర్వే చేసి భూమి కబ్జా జరిగిందని మళ్లీ వచ్చి హద్దురాళ్లను ఏర్పాటు చేస్తామని చెప్పి సర్వేయర్ తిరిగి రాలేదన్నారు. మరో సారి మరో మండల సర్వేయర్

> ప్రభుత్వ భూమి సర్వే చేయాలి
> హద్దురాళ్లను పాతాలంటూ డిమాండ్
> స్పందించకుంటే నూతన సిఎం రేవంత్‌రెడ్డిని ప్రజాదర్బార్‌లో కలుస్తామన్న వైనం

వచ్చి సర్వేచేసి ప్రభుత్వ భూమి కబ్జా జరిగింది నిజమేనని చెప్పి మరో రోజు వచ్చి హద్దురాళ్లను ఏర్పాటు చేస్తామని చెప్పి తిరిగి రాలేదని, ఆ సర్వేయర్ అధికారులను కూడ ఈ విషయంలో బదిలీలు చేశారని, ఇలా సర్వే చేసి వెళ్లగానే ఆ తరువాత బదిలీలు అవుతున్నారని దీనిలో అంతర్యమేమిటని వారు అన్నారు. ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేస్తే అధికారులు కూడ కబ్జాను తొలగించకుండ వారికి మద్దతు తెలుపుతున్నట్లుగా ఉందన్నారు. ఈ భూమిని కబ్జా నుంచి నివారించటానికి హరిత హారం మొక్కల కోసం, వైకుంతదామం, పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసుకుంటామని కూడ గ్రామ పంచాయతీ ద్వారా కోరటం జరిగిందని అన్నారు. మండల తహసీల్దార్‌కు కూడ జిల్లా అదనపు కలెక్టర్ నాడు ఆదేశించటం కూడ చర్యలు తీసుకుని వాటికి భూమి కేటాయించటానికి జరిగిందని అన్నారు. ఎన్నిసార్లు గతంలో జిల్లా కలెక్టర్‌కు, అదనపు కలెక్టర్‌కు, ఆర్డీఓకు, మండల తహసీల్దార్‌ల, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా స్పందన లేకుండ పోయిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసిన అద్రాస్‌పల్లి గ్రామస్తులు గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమిని కాపాడాలని ధర్నా చేశారు. ఆ తరువాత జిల్లా కలెక్టర్‌ను కలవటానికి వెళ్లగా ధర్నా చేశారుగా జిల్లా అదనపు కలెక్టర్‌కు కలిసి ఇవ్వండి అని అనటంతో, వారు తిరిగి జిల్లా అదనపు కలెక్టర్‌ను కలవటానికి వెళ్లగా అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో లేరని తెలిసి ఆ తరువాత వినతిపత్రాన్ని ఇన్‌వార్డ్‌లో ఇవ్వటం జరిగిందని, కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నామని గ్రామస్థులు తెలిపారు. జిల్లా కలెక్టర్‌ను ఛాంబర్‌లో కలిసి ప్రభుత్వ భూమి కబ్జా అయిందని చర్యలు తీసుకోవాలని వస్తే గ్రామస్థులకు కలెక్టర్ సమయం ఇవ్వలేదని వారు అసంతృప్తిని వ్యక్తం చేశారు.

మా గోడును ప్రభు త్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడటానికి మా గ్రామ సమస్యను వింటారని అనుకున్నామని, ఇక కలెక్టరే ట్‌లో ఫిర్యాదు చేశామని, అధికారులు స్పందించకుంటే ఇక ఈ భూసమస్యను రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నిర్వహించే ప్రజాదర్బార్‌లో అద్రాస్‌పల్లి గ్రామస్థులుగా వెళ్లి ప్రభుత్వ భూమి కబ్జా గురించి వినతిపత్రం అందజేస్తామని వారు చెప్పారు. గతంలో పలు సార్లు కలెక్టరేట్‌కు వచ్చి అద్రాస్‌పల్లి గ్రామ సర్పంచు బి.లలితనర్సింలు, ఉపసర్పంచు జహం గీర్, గ్రామ వార్డుసభ్యులు యాంజాల కవిత, యాంజాల శ్రీను, శ్రీపతి నాగలక్ష్మి, నాగరాజు, డి.రాజు, ఎస్. శ్రీను, టి. లక్ష్మి, ఎ.మణేమ్మ పాలకవర్గం తీర్మాణం చేసి కలెక్టర్‌కు ప్రభుత్వ భూమిని కాపాడాలని, గ్రామ నాయకులతో కలిసి కూడ కోరటం జరిగిందన్నారు. ఈ శుక్రవారం కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్న వారిలో అద్రాస్‌పల్లి గ్రామ ఉప సర్పంచు జహంగీర్, గ్రామ సర్పంచు బి.లలిత భర్త నర్సింలు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఎల్లం ప్రసాద్, ఎన్. దయాకర్, డి.మహేశ్, ఆర్. వెంకటేశ, శ్రీపతి నాగరా జు, జి.కుమార్, పలు వురు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



అద్రాస్‌పల్లి ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న గ్రామస్తులు



శామీర్‌పేట గ్రామాన్ని సందర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, పాల్గొన్న నాయకులు

## శామీర్‌పేటను సందర్శించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**శామీర్‌పేట, డిసెంబరు 8, ప్రభాతవార్త**

శామీర్‌పేట గ్రామాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి సందర్శించారు. శుక్రవారం శామీర్‌పేటలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్ నివాసానికి విచ్చేసి ఆయన గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో ఉండటంతో ఆరోగ్యపరిస్థితిని ఎమ్మెల్యే మల్లారెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం మెరుగు అవుతుందని ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత శామీర్‌పేటలోని మండల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి నివాసంకు ఎమ్మెల్యే మల్లారెడ్డి వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిలో కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్, గ్రామ సర్పంచు వి.బాలమణి, ఉపసర్పంచు నర్ల రమేశ్‌యాదవ్, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్య యాదవ్, మజీద్‌పూర్ సర్పంచు ఎస్.మోహన్‌రెడ్డి, డైరక్టర్ భూమిరెడ్డి, నాయకులు దాసరి బాబు, చాంద్‌పాష, మైసయ్య, ఎం.రవి, పలువురు వార్డుసభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ జనరంజక పాలన షురూ

### ఆదిభట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్

**ఆదిభట్ల డిసెంబరు 8, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ జనరంజక పాలన మొదలయ్యిందని ఆదిభట్ల మున్సి పల్ చైర్ పర్స న్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మొదటి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రకటించిన విధంగా ఆరు గ్యారెంటీల అమలు పైలుపై తొలి సంతకం చేయడం హర్షణీయం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కిందని అన్నారు. ప్రజావ్యతిరేక విధానాల బీఆర్ఎస్‌ను గద్దె దించడంలో ఆయన కీలకంగా వ్యవహరించారని చెప్పారు. సిఎంగా రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తారని చెప్పారు. ఆదిభట్ల మున్సిపాలిటీలో అభివృద్ధి మరింత మెరుగుపరిచే విధంగా నిధులు తీసుకువచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. నేను కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందానని స్థానిక బీఆర్ఎస్ పార్టీ కొంతమంది ప్రజాప్రతినిధులు నిధులు ఇవ్వకుండా ఆదిభట్ల మున్సిపాలిటీ భ్రష్టు పట్టించారని అదేవిధంగా నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డాయని ఇక ననుంచి నీతి నిజాయితీగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్రంలో కోసం ఉద్యమించిన నాయకుల సేవలను గుర్తిస్తారని జనరంజక పాలన అందిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ గౌడ్, పాండురంగారెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ప్రారంభం : జిల్లా కలెక్టర్

**వికారాబాద్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా తాత్కాలికంగా రద్దు చేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 11 సోమవారం నుంచి తిరిగి యథవిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణిలో ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు.

## క్యాంపు కార్యాలయాన్ని ఖాళీ చేసిన మాజీ ఎమ్మెల్యే

**కొడంగల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలోని ఎమ్మెల్యే కా ్యంపు కార్యాలయం(అధికారిక నివాసం)ను మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఖాళీ చేయడంతో ఆర్అండ్‌బీ అధికారులు స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఖాళీ చేయడంతో అధికారులు తమ అధీనంలోకి తీసుకున్నారు. పట్టణంలోని సన్‌సిటీ కాలనీలో గత 2 సంవత్సరాల క్రితం నూతనంగా నిర్మించిన క్యాంపు కార్యాలయంలో పట్నం నరేందర్‌రెడ్డి నివాసముండగా ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పట్నం నరేందర్‌రెడ్డి ఓటమి చెందడంతో ప్రభుత్వ నిబంధనల మేరకు ఆయన క్యాంపు కార్యాలయాన్ని ఖాళీ చేశారు. కాగా ప్రస్తుతం ఎమ్మెల్యేగా గెలుపొందిన సీఎం రేవంత్‌రెడ్డికి కా ్యంపు కారా ్యలయాన్ని అప్పగించేందుకు అధికారులు ఏరా ్పట్లు చేస్తున్నారు.

# మా ముందు కలెక్టర్ ఎవరు..!

> - మేము తలుచుకుంటే ఏమైనా చేస్తాం
> - ఇది రంగారెడ్డి కలెక్టరేట్ ధరణి ఆపరేటర్ల తీరు
> - కలెక్టర్ అనుమతి లేకుండానే 98 దరఖాస్తులకు ఆమోదం
>
> ఇద్దరిపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహించే ధరణి ఆపరేటర్ల వ్యవహారం అంతా ఇంత కాదు. కలెక్టర్ ఎవరు అంతా మేమే అనుకున్నారో ఏమో ఆ ధరణి ఆపరేటర్లు.. భూ అక్రమార్కులతో కుమ్మక్కై రూ.కోట్లు విలువైన భూములకు లైన్ క్లియర్ చేసారు. కోర్టు కేసులు, పాసు పుస్తకాల్లో డేటా మార్పు, మ్యూటేషన్ వంటి తదితర వివాదాస్పద భూములకు సంబంధించి ధరఖాస్తులకు ఉన్నతాధికారులకు తెలియకుండానే ఆమోదం లభించింది. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో అప్పటి కలెక్టర్ హరీష్‌పై ఎన్నికల కమీషన్ వేటు వేసింది. తర్వాత కలెక్టర్‌గా భారతీ హోళికేరి భాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ తోపాటు అధికారులు అంత ఎన్నికల పనిలో నిమగ్నమై ఉండటంతో ఇదే అధనుగా అనుకున్నారో ఏమో.. గుట్టుగా ఈ అక్రమ భూదందాకు తెరలేపారు. ఈ విషయంపై కొందరు భాదితులు ఫోన్ ద్వార ఈ వ్యవహారంపై కలెక్టర్‌కు తెలపడంతో తేరుకుంది. కాగా ఈ విషయంపై అధికారులను పురమాయించగా ధరణికి సంబంధించిన దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. అక్టోబర్ 14 నుంచి నవంబర్ 11 మధ్యన ఎలాంటి కలెక్టర్ పరిశీలన, అమోదం లేకుండానే (డిజిటల్ సంతకంతో) 98 దరఖాస్తులకు ఆమోదం లభించినట్లు తేలింది. కోర్టుకేసులు, పాసు పుస్తకాల్లో మార్పులు చేర్పులు, మ్యూటేషన్లు, అసైన్డ్, భూదాన్, వివాదాస్పద భూములకు సంబంధించి దరఖాస్తులకు ఆమోదం లభించడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ధరఖాస్తులు వివిధ కారణాలతో కలెక్టర్ అనుమతుల కోసం పెండింగ్‌లో ఉన్నట్లు తెలింది. తీరా విచారిస్తే ఈ వ్యవహారం మొత్తం బయట పడింది. ఇంటి దొంగలే ఈ ఉదాంతానికి పాల్పడినట్లు తేలింది. దీంతో కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ధరణి సమన్వయకర్త నరేష్, ఆపరేటర్ మహేష్‌లను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఈ వ్యవహారంపై కలెక్టరేట్ ఎఓ ప్రమీల ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో ధరణి సమన్వయకర్త నరేష్, ఆపరేటర్ మహేష్‌లపై ఫిర్యాదు చేసారు. ఈ వ్యవహారంలో ధరణి సమన్వయకర్త నరేష్, ఆపరేటర్ మహేష్‌లు ఇద్దరే ఉన్నారా..? లేదా అధికారుల ప్రమయం ఎమైనా ఉందా..అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ వ్యవహారం బయట పడడంతో ఈ 98 దరఖాస్తులకు సంబంధించిన అక్రమాలు మాత్రమే బయట పడ్డాయి. గంతలో ఇలాంటి వ్యవహారాలు ఇంకా ఎన్ని చేసారో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆక్రమాలకు సంబంధించి కొందరు కలెక్టరేట్ అధికారుల చేతివాటం కూడ ఉన్నట్లు ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరువ తీసుకొని పూర్తి స్థాయి విచారణ జరిపి చట్టరిత్య చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇస్లాం మత ఇస్తేమా నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

**వికారాబాద్, డిసెంబర్ 08, ప్రభాతవార్త:** పరిగి మండల పరిధిలో జనవరి 5,6,7 తేదీలలో నిర్వహిం చనున్న ఇస్లాం మత ఇస్తేమా కార్యక్రమం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో సంబంధిత అధికారులు, ఇస్లాం మత పెద్దలతో ఇస్తేమా ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు రోజుల పాటు నిర్వహించే ఇస్తేమా సభకు అవసరమైన మిషన్ భగీరథ నీరు, విద్యుత్తు, రోడ్ల ఏర్పాటు వాహనాలకు పార్కింగ్ స్థలంతో పాటు పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ఇట్టి పనులు చేపట్టేందుకు మండల స్థాయి అధికారులను భాగస్వాములు చేయాలని సూచించారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను సోమవారం నుంచి ప్రారంభించాలని సూచించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ, ఇస్తే మాకు దాదాపు 2 లక్షల మంది హాజరవుతాం మొదటి ప్రాధాన్యతగా నీరు, విద్యుత్ సదుపాయాలను అవసరం మేరకు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఈఈలు చల్మారెడ్డి, బాబు శ్రీనివాస్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్, పరిగి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్, విద్యుత్‌శాఖ ఇంజనీర్లు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లు గడిచినా తీరని ప్రజా సమస్యలు

> పెండింగ్‌లో లక్షలు రూపాయల బిల్లులు
> సర్పంచ్‌ల సమస్యలు వినకుండానే
> వెనుదిరిగిన ఎమ్మెల్యే కాలె యాదయ్య
> మండల పరిషత్ చివరి సర్వసభ్య సమావేశం



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

**మొయినాబాద్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** గత ఐదేళ్ల నుంచి ప్రతి సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలకు నేటికి పరిష్కారం దక్కలేదని మొయినాబాద్ మండల గ్రామ సర్పంచ్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోతే ఈ సర్వసభ్య సమావేశం ఎందుకని నిలదీశారు. రాష్ట్రంలో నూతనంగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతోందని వస్తున్న సమాచారం దృష్టిలో ఉంచుకుని సర్పంచ్‌లు తమ సమస్యలు ఏమీ పరిష్కారం కాలేదని ఎమ్మెల్యే కాలె యాదయ్యను నిలదీశారు. మొయినాబాద్ మండల పరిషత్ చివరి సర్వసభ్య సమావేశం ఎంపిపి నక్షత్రం జీవం అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు మాట్లాడుతూ ఐదేళ్ల నుంచి ప్రజా సమస్యలు ప్రస్తావించినా ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని అన్నారు. సమస్యలు పరిష్కారం కాకపోవడం సర్పంచ్‌లకు శాపంగా మారిందని అన్నారు. నేటికీ గ్రామాల్లో కరెంటు సమస్యలు, మిషన్ భగీరథ, ప్రాథమిక పాఠశాలల్లో సమస్యలు వంటివి ఏమీ పరిష్కారం కాలేదని అన్నారు. దీంతో ప్రజలు గత ఐదేండ్ల పాలనపై దుమ్మెత్తి పోస్తున్నారని అన్నారు. 2018లో ఎన్నిక అయిన సర్పంచ్‌లకు ఇది చివరి సర్వసభ్య సమావేశం కావడంతో సర్పంచ్‌లందరూ తాము ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే కాలె యాదయ్యను ప్రశ్నించారు. అయితే ఈ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే సర్పంచ్‌లు చెప్పిన ఏ విషయాలపైనా స్పందించకుండా, వారికి ఎటువంటి హామీ ఇవ్వకుండా అక్కడి నుంచి వెనుదిరిగారు. దీంతో ఒక్కసారిగా సర్పంచ్‌లు ఆవేదనతో తాము టిఆర్ఎస్ ప్రభుత్వంపై నమ్మకంతో గ్రామాల్లో సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేశామని, లక్షలాది రూపాయలు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇప్పుడు ఆ బిల్లులు ఎవరు చెల్లిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు విడుదల చేయని గత బిఆర్ఎస్ ప్రభుత్వ తీరు వల్ల రాబోయే స్థానిక ఎన్నికలపై ఆ ప్రభావం తప్పకుండా చూపుతుందని గ్రామాల్లో చర్చించుకుంటున్నారు.

## కాళోజీ విగ్రహావిష్కరణకు స్థలం కేటాయించాలి

సైఫాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త: తెలంగాణ ఆత్మ, ప్రజా కవి, పద్మవిభూషణ్ కాళోజి నారాయణరావు విగ్రహం ఏర్పాటుకు సిఎం స్థలాలన్ని కేటాయించాలని ఎఐసిసి ఓబిసి జాయింట్ కో-ఆర్డినేటర్ మాధంశెట్టి అనిల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సచివాలయంలో నూతన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని అనిల్‌కుమార్ కలిసి ఘనంగా సత్కరించి, అభినందలను తెలియజేసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి నారాయణరావు విగ్రహాన్ని సచివాలయం ఎదుటగాని, తెలంగాణ అమరవీరుల జ్యోతి ఎదుటగాని ప్రతిష్టించేందుకు స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కళోజి నారాయణరావు తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో కృషి చేశారని, ఆయన ఆత్మ తెలంగాణపైనే ఉందని, ఎన్నో కవితలు రాసి ప్రజాకవిగా గుర్తింపు పొంది, కేంద్ర ప్రభుత్వంచే పద్మ విభూషణ్ అవార్డును పొందారని అనిల్‌కుమార్ గుర్తు చేశారు. ఇలాంటి మహానుభావుడి విగ్రహం ప్రతిష్టిస్తే ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు.

## పనులు ఆలస్యం.. ట్రాఫిక్, పొల్యూషన్

### ఇబ్బందిపడుతున్న జనం



కొంపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొంపల్లి ప్రధాన కూడలి నుంచి దూలపల్లి వెళ్ళే రోడ్డు పనులు ఆలస్యమవుతుండటంతో వాహనదారులు రోజు నరక యాతన పడుతున్నారు. గతకొద్ది నెలల క్రితం కొంపల్లి నుంచి దూలపల్లి మీదుగా బహదూర్పల్లి వరకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. అయితే అనుకున్న టైమ్ కంటే పనులు ఆలస్యమవుతుండటంతో రోజు వేల సంఖ్యల్లో వాహనాలు అటు ఇటుగా రాకపోకలు జరుగుతుంటాయి. సాయంత్రం అయితే కాలేజ్ బస్‌లు కూడా రావడంతో కిలోమీటర్స్ మేర ట్రాఫిక్‌తో పాటు పొల్యూషన్ ఎక్కువగా ఉండటంతో ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు పొల్యూషన్‌లో ఊపిరి తీసుకోవటానికి కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి త్వరగా రోడ్డు పనులు ముగించాలని వాహనదారులతో పాటు ఆ ప్రాంతవాసులు వేడుకుంటున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నూతన మంత్రులకు శృతిలయ సీల్‌వెల్‌ల అభినందనలు

రవీంద్రభారతి, డిసెంబరు 8 ప్రభాతవార్త : ప్రజాస్వామ్యం పరిరక్షించే విధానాలతో అహర్నిశలు శ్రమిస్తూ బడుగు బలహీనవర్గాలకు చేరువగా, సకల ప్రజాసమస్యలు పరిష్కరిస్తూ, ప్రజాభిమానాలను చూరగొనే విధంగా ప్రజాదర్బార్‌ను ఏర్పాటుచేసి యావత్ ప్రజలతో మమేకమై కలిసిమెలిసి ప్రజలకు అన్నివేళలా తానుంటానన్న భరోసా కల్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని ప్రముఖ సంస్థలు సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ హృదయపూర్వకంగా అభినందిస్తూ స్వాగతిస్తున్నామని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని సరైన ఆదరణ లభించని నిరాశావాదుల ఆశలు చిగురించేలా నూతన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్న సంపూర్ణ విశ్వాసంతోపాటు సాంస్కృతిక కళారంగాలకు మరింత ఆదరణ, ప్రోత్సాహమివ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో, నూతన మంత్రులు, కాంగ్రెస్ శాసనసభ్యులకు సీల్‌వెల్ సీఎండి బండారు సుబ్బారావు, శృతిలయ ఛైర్మన్ బి.భీమ్‌రెడ్డి, వ్యవస్థాపక కార్యదర్శి ఆమని తదితర సభ్యులు అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు.

## త్వరలోనే ఆరోగ్యశ్రీ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు న్యాయం చేస్తా

### ఆరోగ్యమిత్రలకు హామీ ఇచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి

చిక్కడపల్లి, డిసెంబరు 8 ప్రభాతవార్త: త్వరలోనే ఆరోగ్యశ్రీ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు న్యాయం చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమోలు రేవంత్‌రెడ్డి ఆ విభాగంలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రలకు హామీ ఇచ్చినట్లు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశ్రీ విభాగం అధ్యక్షుడు గిరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఎం.కుమార్ వివరించారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఆరోగ్యమిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలని, కనీస వేతనం రూ.35వేలుతో పాటు టిఎ, డిఎ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి షఫ్లింగ్ విధానాన్ని రద్దు చేయాలని, 16 సంవత్సరాల నుంచి పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్యమిత్రలను తిరిగి పిహెచ్‌సిలో నియమించాలని, ఆరోగ్యశ్రీలో ఖాళీ పోస్టులను భర్తీ చేసి, సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని, విధి నిర్వహణలో మరణించి ఉద్యోగికి ప్రభుత్వం నుంచి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా కల్పించి, ఉద్యోగులందరికి హెల్త్‌కార్డు సౌకర్యం కల్పించాలని కోరారు. తాము చేసిన విజ్ఞప్తిని సిఎం రేవంత్‌రెడ్డి ఎంతో సానుకూలంగా స్పందించారని అన్నారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశ్రీ సిబ్బంది పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఒయూలో నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న భీమ్‌రావ్ నాయక్ ఇతర నేతలు

తార్నాక, డిసెంబర్ 8 ప్రభాతవార్త: ఒ.యూలో ఈ నెల 30న నిర్వహించనున్న నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ భీమ్‌రావ్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓ.యూ ఆర్ట్స్‌కాలేజ్ ఎదుట నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో భీమ్‌రావు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన ఉద్యమంలో నీళ్లు, నిధులు నియామకాలు అనే నినాదంతో గెలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం సకాలంలో నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగ వ్యతిరేక పాలన కొనసాగిందన్నారు. రాష్ట్రం వచ్చిన తరువాత ఎంతో మంది నిరుద్యోగుల మరణానికి కారణమైందని ఆరోపించారు. ఎన్నికల సమీపంలో 80వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు అన్ని చెప్పి భర్తీ క్రమంలో 17 రకాల ఉద్యోగాలను టీఎస్పీఎస్సీ వేదిక ద్వార అమ్ముకొని తెలంగాణ నిరుద్యోగుల ఉసురు తీసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడంలో నిరుద్యోగులు సఫలీకృతం అయ్యారని చెప్పారు. ప్రతి గ్రామంలో నిరద్యోగులు వారికి జరిగిన అన్యాయంపై ప్రచారం చేశారని చెప్పారు. వారు కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోశించారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన భరోసాను, నమ్మకాన్ని గుర్తుంచుకొని ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా నిరుద్యోగ విజయోత్సవ సభను ఈ నెల 30ల లక్ష మందితో నిర్వహించబోతున్నామని భీమ్‌రావ్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిడతన పల్లి విజయ్, స్కాలర్ కొర్ర ఈశ్వర్ లాల్, కాంగ్రెస్ నాయకులు హలావత్ మోహన్ నాయక్, తిరుపతి రెడ్డి, బా.బాలునాయక్, బాబునాయక్, చందు నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## చార్మినార్ నియోజకవర్గంలో జీర్ణించుకోలేపోతున్న బిఆర్ఎస్ నాయకులు

చార్మినార్, డిసెంబరు 8 ప్రభాతవార్త : చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు డిపాజిట్ దక్కలేదు.సార్వత్రిక ఎన్నికల్లో చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మహ్మద్ సలావుద్దీన్ లోధీ బిఆర్ఎస్ తరుపున పోటీ చేశారు.చార్మినార్ నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ తరుపున పోటీ చేసిన మీర్ జుల్ఫికర్ అలీ తన సమీప బిజెపి అభ్యర్థిపై 22858 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు.కాగా 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ తరుపున చార్మినార్ నుంచి బరిలోకి దిగిన మహ్మద్ సలావుద్దీన్ లోధీకి కేవలం 6223 ఓట్లు మాత్రమే దక్కాయి.కాగా 2023 సార్వత్రిక ఎన్నికల్లో రెండవ సారి సలావుద్దీన్ లోధీ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేశారు.చార్మినార్‌లో ఎంఐఎం విజయం సాధించగా,బిజెపి రెండవ, కాంగ్రెస్ మూడవ స్థానంలో ఉండగా,బిఆర్ఎస్‌కు నాలుగువ స్థానం దక్కింది.చార్మినార్ బిఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ సలావుద్దీన్ లోధీకి 8853 ఓట్లు లభించాయి.2018,2023 రెండు సార్లు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ సలావుద్దీన్ లోధీకి కనీసం డిపాజిట్ కూడ దక్కలేదు.నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకు లు రెండవ సారి లోధీకి చార్మినార్ టిక్కెట్ కేటాయించవద్దని పలు మార్లు పార్టీ అధిష్టానానికి మొర పెట్టుకున్నారు.ఎంఐఎం, బిఆర్ఎస్‌లు స్నేహ పూర్వకంగా ఎన్నికల్లో పోటీ చేశాయి. నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం కూడ నామ మాత్రంగానే జరిగింది.చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి కనీసం డిపాజిట్ కూడ దక్కక పోవటంతో నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే లాస్య



ఎమ్మెల్యే లాస్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆశా వర్కర్లు

కంటోన్మెంట్,డిసెంబర్ 8 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధిని గడపగడపకు చేరవేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత తెలిపారు. శు క్రవారం 5వ వార్డు గృహ లక్ష్మి కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే లాస్య నందితకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లాస్య మాట్లాడుతూ ప్రజలందరికి అండగా ఉంటానన్నారు. నియోజకవర్గం ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తెచ్చినట్లైతే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ డిస్పెన్షరీలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నివేధిత, తేలుకుంట సతీష్ గుప్త, ఎం.హన్మంత్ రావ్ యాదవ్, వినోద్, భాస్కర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే లాస్యకు అభినందనలు తెలిపిన అధికారులు**

కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా విజయం సాధించిన లాస్య నందితను శుక్రవారం జిహెచ్ఎంసి ఇంజనీర్లు, కంటోన్మెంట్ బోర్డు మెడికల్ విభాగం అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. లాస్యను కలిసిన వారిలో జిహెచ్ఎంసి ఈఈ సుదర్శర్, డి.ఈ, అంజనేయులు, ఏఈ రవిందర్, మెడికల్ అధికారులు రాజకుమారి, విశాల్ రాజ్, నాగార్జున, శ్వేత, శ్రీలక్ష్మి, యామిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల కింద నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### బాధిత రైతాంగ పోరాట వేదిక డిమాండ్

సైఫాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త: సీతారాం ప్రాజెక్టు బాధిత రైతులకు న్యాయం చేయాలని భాదిత రైతాంగ పోరాట వేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన, గిరిజనేతర రైతులకు ఈ ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా అన్యాయం జరిగిందని, ఎకరానికి 35 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వేదిక కోరింది. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోరాట వేదిక కన్వీనర్ తన్నీరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల నగరంలో వేదిక ఆధ్వర్యంలో 'ధర్మాగ్రహ సభ' నిర్వహించడం జరిగిందని, ఈ సభలో అమోదించిన పలు తీర్మానాలను వెల్లడించారు. చందనవల్లిలో ఇన్‌ఫ్రా అనే సంస్థతో ప్రభుత్వం ఆ దళారి సంస్థతో కలిసి బాధితులకు కేవలం ఒక ఎకరంకు 8 లక్షల రూపాయలు చెల్లించి, ప్రభుత్వం 80 లక్షల నుంచి కొటిన్నర వరకు కంపెనీలకు విక్రయించి దళారిలా వ్యవహరించిందని, కాళేశ్వరం నీటి పారుదల కోసం కట్టిన మల్లన్న సాగర్ ప్రాజెక్టు బాధితులకు రావాల్సిన న్యాయమైన పరిహారం చెల్లించాలని, తాండూరు ఏరియాలో చెట్టినాడ్ సిమెంట్ కంపెనీ, రైల్వే ట్రాక్ బాధితులకు ప్రభుత్వం, కంపెనీలు కలిసి మోసం చేశాయని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా ఖమ్మం జిల్లాకు చెందిన 7 మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశారని, ఆ మండలాల ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో తెలంగాణ ప్రభుత్వం న్యాయం చేయాలని, ఎపి రాజధాని అమరావతికి ఉచితంగా భూములు ఇచ్చిన రైతుల జీవ విధ్వంసం, కుట్రలపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జిచే విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని, కరోనా మరణాలు, వైద్యం అప్పులతో అల్లాడిపోతున్న బాధిత రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రిలీవర్లకు మాగంటి సత్కారం



సమావేశంలో మాట్లాడుతున్న మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గం షంషీర్ ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ బూత్ ఏజెంట్‌లు, రిలీవర్లు, ముఖ్య నాయకులు, మహిళా నాయకుల సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో నేతలందరినీ శాలువాలతో సత్కరించి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు సంజీవ్, కార్యదర్శి షరీఫ్, సీనియర్ నాయకులు తన్ను ఖాన్, జావీద్ కృష్ణ కుమార్ అజీమ్, ముస్తాక్, అహ్మద్, కళ్యాణి, ముబీన్, సలీమ్ జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ త్వరగా కోలుకోవాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గురువారం రాత్రి దురదృష్టవశాత్తు క్రింద పడటం వలన కాలుకు గాయం కావడం చాలా బాధాకరమైన విషయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి దీవెనలతో కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అలాగే శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ కెసిఆర్ గాయపడిన విషయాన్ని తెలుసుకుని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షమమే ధ్యేయంగా పనిచేసిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా కోలుకొని పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని దేవున్ని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## జాఫ్రీ మసీద్ కమిటీ అధ్యక్షులు నోమాన్‌ను పరామర్శించిన మాజీ మంత్రి తలసాని

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : సనత్‌నగర్‌లోని జాఫ్రీ మసీద్ కమిటీ అధ్యక్షులు నోమాన్‌ను శుక్రవారం మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. నోమాన్ తల్లి, మాజీ అధ్యక్షుడు సిరాజుద్దీన్ భార్య రెండు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు మరణించారు. విషయం తెలుసుకున్న ఆయన శుక్రవారం సనత్‌నగర్‌లోని ఎస్ఆర్‌టి లో గల వారి నివాసానికి వెళ్ళి నోమాన్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ వెంట బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ పి.శేఖర్, మాజీ అధ్యక్షుడు ఖలీల్, నాయకులు పాజిల్, కరీం, జమీర్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి గురైన సెల్‌ఫోన్‌లు బాధితులకు అందించిన చిక్కడపల్లి సిఐ



చిక్కడపల్లి, డిసెంబరు 8 ప్రభాతవార్త: చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో చోరీ గురైన వారికి చెందిన సెల్‌ఫోన్‌లను స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య శుక్రవారం అందించారు. శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో చోరీకి గురైన ఏడు సెల్‌ఫోన్‌లను ట్రేస్ చేసి పొగొట్టుకున్న వారికి అందించడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ సిఐకి ధన్యవాదాలు తెలిపాలు. ఈ సెల్‌ఫోన్‌లను ట్రేస్ చేయడంతో ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన క్రైం కానిస్టేబుల్ ప్రశాంత్‌ను ఈ సందర్భంగా సిఐతో పాటు బాధితులు అభినందనలు తెలిపారు.

## తాళం పగులగొట్టి ఇంట్లో చోరీ.. 30గ్రాముల బంగారం అపహరణ



వివరాలు సేకరిస్తున్న పోలీసులు

దుండిగల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చొరబడి బంగారు, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్ళిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుండిగల్ మున్సిపాలిటీ చర్చి గాగిల్లాపూర్‌లో నివాసం ఉంటున్న గుండు నర్సయ్య వ్యాపరస్తుడు. ఈ నెల 2వ తేదీన నర్సయ్య దంపతులు ఇంటికి తాళం వేసి నిజాంపేట్‌లో నివాసం ఉంటున్న కుమారుడి వద్దకు వెళ్ళారు. 4వ తేదీన నర్సయ్య గాగిల్లాపూర్‌కు తన పనులు ముగించుకుని తిరిగి కుమారుడి వద్దకు వెళ్ళారు. శుక్రవారం ఉదయం 6:30 గంగల ప్రాంతంలో నర్సయ్య దంపతులు చర్చి గాగిల్లాపూర్‌లోనితమ నివాసానికి చేరుకోగా ఇంటి తాళం పగులగొట్టి ఉంది. అనుమానంతో లోనికి వెళ్ళగా బీరువా పగులగొట్టి అందులోని బట్టలు వస్తువులు కిందపడిపోయి కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బీరువాలో ఉన్న 30గ్రాముల బంగారు ఆభరణాలు, 750 గ్రాముల వెండి ఆభరణాలు చోరికి గురైనట్లు బాధితులు పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## కూకట్‌పల్లి జెఎన్‌టియూ యూనివర్సిటిలో 16న మెగా జాబ్ మేళా




గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న వైస్ ఛాన్సలర్

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 8, ప్రభాతవార్త : కూకట్‌పల్లి సాంకేతిక విశ్వ విద్యాలయం (జెఎన్‌టియుసి)లో డిసెంబర్ 16వ తేదీన మెగా ఉద్యోగమేళా నిర్వహించనున్నారు. జాబ్ మేలా గోడ పత్రికను శుక్రవారం యూనివర్సిటి వైస్ ఛాన్సులర్ కట్ట నరసింహారెడ్డి ఆయన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ కుమార్‌రెడ్డి, రిజిస్టర్ డాక్టర్ మంజూరుహుసేన్, డైరెక్టర్ డాక్టర్ ఏ.గోవర్ధన్, యూనివర్శిటీ ఇండస్ట్రీయల్ ఇంటరెక్షన్ సెల్ డైరెక్టర్ తార కళ్యాణి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జె.సురేష్ కుమార్, కంపెనీ సీఈఓలు ఆయా కంపెనీల ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాను నైపుణ్య హ్యూమన్ డెవలప్‌మెంట్ సొసైటీ, సేవ ఇంటర్ నేషనల్ వారు సంయుక్తంగా నిర్వహించనున్నారు. దాదాపు 100 కంపెనీల వారు జాబ్ మేళాలో పాల్గొనే వారికి అవసరం ఉన్న వారికి నియామకం చేపట్టనున్నారని చెప్పారు. చదువుకున్న వారు వారి వారి అర్హతకు తగ్గ ఉద్యోగం కోసం అనేక కంపెనీల చుట్టూ తిరగడం సాధరణ విషయం కానీ, ఇక్కడ సుభద్ర నైపుణ్య ఫౌండర్, జెఎన్‌టియూ వేదికగా అనేక మంచి మంచి కంపెనీల వారిని ఆహ్వానం చేసి ఆయా కంపెనీలకు అవసరం ఉన్న సాంకేతిక, ఆఫీస్ వర్క్ లేదా ఇతర అవసరం కోసం వారే ముందుకు వచ్చి నియామకాలు చేయడం నిరుద్యోగ యువతకు మంచి అవకాశం ఇస్తున్నారన్నారు. జెఎన్‌టియు యూనివర్సిటి క్యాంపస్ విద్యార్థులతో పాటు బయట చదువుకున్నవారు ఇతర అనేక కాలేజీలలో చదువుకున్నవారు ఈ జాబ్ మేళాలో పాల్గొని వారి వారి అర్హతకు తగ్గ ఉద్యోగం పొందవచ్చని అన్నారు. నిరుద్యోగ యువత 10వ తరగతి, ఇంటర్, బీటెక్, ఎంటెక్, బీఫామ్, ఎమ్‌ఫామ్, ఐటికోర్స్, బ్యాంకు అన్ని రంగాలలో వారు పాల్గొనవచ్చునని తెలిపారు.

## బంగారు తెలంగాణ రాష్ట్రాన్ని సిఎం కాపాడాలి

సైఫాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రానికి రెండోవ ముఖ్యమ ంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర మంత్రి వర్గానికి లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. బంగారు తెలంగాణ రాష్ట్రాన్ని సిఎం కాపాడాలని, ప్రజలు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరారు. ఉచితాల పేరుతో ప్రజలను సోమరిపోతుల్లా తయారు చేయరాదని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను లాభసాటిగా కొనసాగించాలని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పేద, మధ్యతరగతి ప్రజల మన్నలను పొందేలా పాలన అందించాలని ఆయన సిఎంను కోరారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిసిన రాజేశ్వర్‌యాదవ్

సైఫాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిరావ్‌పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర బిసి సంఘం అధ్యక్షుడు ఎ.రాజేశ్వర్‌యాదవ్ కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యాదవ్ మాట్లాడుతూ ప్రగతి భవన్ పేరును జ్యోతిరావ్‌పూలే ప్రజా భవన్‌గా మార్చినందుకు సిఎంకు ప్రతే ్యకంగా కృతజ్ఞతలు తెలిపారు. బిసి విద్యార్థులకు పెండింగ్‌లోఉన్న ఐదువేల కోట్ల స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలని, విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వకుండా వేదిస్తున్న కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, అలాగే బడ్జెట్ సమావేశాల్లో బిసి కార్పోరేషన్‌కు అధికంగా నిధులు విడుదల చేయాలని ఆయన సిఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఎంను కలిసినవారిలో రవికుమార్, సాయి వర్ధన్ తదితరులు ఉన్నారు.

## సోనియా గాంధీని కలిసిన సర్వే సత్య నారాయణ



కంటోన్మెంట్,డిసెంబర్ 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందుకు కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్య నారాయణ శుక్రవారం న్యూ ఢిల్లీలోని పార్లమెంట్ హౌజ్‌లో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీని కలిసిసి అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టీ.ఎన్

కంటోన్మెంట్,డిసెంబర్ 8 ప్రభాతవార్త: బోయిన్‌పల్లిలో నివాసం ఉంటున్న మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి బారీ మెజార్టీతో విజయం సాధిచినందుకు శుక్రవారం బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే మర్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## యుజిడి పైప్‌లైన్ పనులను ప్రారంభించిన డిప్యూటి మేయర్

నిజాంపేట్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 7వ డివిజన్‌లో నూతనంగా ప్రారంభిస్తున్న యుజిడి పైప్‌లైన్ పనులను శుక్రవారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుజిడి పైప్‌లైన్ పనులను నాణ్యతతో, త్వరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, 191 ఎన్టీఆర్ నగర్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, ఇంజనీర్ అరుణ్, కాంట్రాక్టర్ హరియా నాయక్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ఠాకూర్‌ను కలిసిన కోలన్ శ్రీనివాస్‌రెడ్డి



నిజాంపేట్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : రాష్ట్ర సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్‌రాజ్ ఠాకూర్‌ను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి, బొకె అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలకంటి లక్ష్మారెడ్డి, వంశీ, ప్రేమ్ కుమార్ పలువురు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లిలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న వైన్‌షాప్

కంటోన్మెంట్, డిసెంబర్ 8 ప్రభాతవార్త: బోయిన్‌పల్లి సెంటర్ పాయింట్ నుండి బాపూజీ నగర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలోని ఓ ఖాళీ స్థలంలో అక్రమంగా షెడ్డును ఏర్పాటు చేసి వైన్‌షాప్‌ను కొనసాగిస్తున్నారు. విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ ఉజ్జయిని వైన్స్ నిర్వాహకుడు ఎస్.శివ కుమార్‌కు సోకాస్ నోటీస్ అందజేసినప్పటికి నిర్వాహకుడు నిబంధనలకు విరుద్ధంగా యధేచ్ఛగా మద్యాన్ని విక్రయిస్తున్నాడు. ఈ ఖాళీ స్థలం పక్కనే అతి పెద్ద నాలా ప్రమాదకరంగా ఉన్నది. ఈ వైన్‌షాప్ కొనసాగిస్తే తాగుబోతులు నాలాలో పడే ప్రమాదం ఉంది. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న వైన్ షాప్‌ను వెంటను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## బీసీ రాజ్యాధికార సమితి పోలీస్ అధికారుల సంఘం ఉపాధ్యక్షుడిగా రవీందర్‌కుమార్

చిక్కడపల్లి, డిసెంబరు 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర బీసీ రాజ్యాధికార సమితి పోలీసు ఎంప్లాయిస్ సంఘం ఉపాధ్యక్షుడిగా రవీందర్‌కుమార్ నియమితులయ్యారు. ఈవమేరకు సమితి అధినేత దాసుసురేశ్ బాగ్‌లింగంపల్లిలోని కేంద్రంలో కార్యాలయంలో నియామ కపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నూతనంగా నియ మితు లైన రవీందర్‌కుమార్ మాట్లాడుతూ బీసీలకు సంబంధించిన న్యాయ మైన సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, బీసీలకు దక్కాల్సిన హక్కులను అందే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు.

